పుష్పం

1. ఉన్నత స్థాయి మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తి జరపడానికి మార్పు చెందిన ప్రకాండ వ్యవస్థ ?

జ. పుష్పం

2. పుష్పానికి ఉండే కాడను ఏమంటారు?

జ. పుష్ప వృంతము

3. పుష్ప వృంతం కలిగిన పుష్పాలను ఏమంటారు?

జ. వృంత సహిత పుష్పాలు

4. పుష్ప వృంతాలు లేని పుష్పాలను ఏమంటారు?

జ. వృంత రహిత పుష్పాలు

5. వృంతం చిరవ ఉబ్బిన భాగాన్ని ఏమంటారు?

జ. పుష్పాసనం

6. పుష్ప భాగాలు 4 వలయాల్లో అమరి ఉండే భాగం?

జ. పుష్పాసనం

7. పుష్ప భాగాలు ?

జ. 1) రక్షక పత్రావళి 2) ఆకర్షక పత్రావళి 3) కేసరావళి 4) ఉండకోశం

8. పుష్పానికి బయటి వలయంలో ఉన్న ఆకుపచ్చని భాగం?

జ. రక్షక పత్రావళి

9. మొగ్గ దశలో పుష్పం లోపలి వలయ భాగాలను రక్షించేది?

జ. రక్షక పత్రావళి

10. కీటకాలను ఆకర్షించి పరాగ సంపర్కానికి తోడ్పడే పుష్పభాగం ?

జ. ఆకర్షక పత్రావళి

11. పురుష ప్రత్యుత్పత్తి అవయవాలు ?

జ. కేసరాలు

12. కేసరంలోని భాగాలేవి?

జ. కేసర దండం, పరాగకోశం

13. స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవం ?

జ. అండకోశం

14. అండకోశంలోని భాగాలు?

జ. అండాశయం, కీలం, కీలాగ్రం

15. అండాలు ఎక్కడ అభివృద్ధి చెందుతాయి?

జ. అండాశయం

16. అండాశయంలో అండాలు అమరి ఉండే దిండు వంటి నిర్మాణాన్నేమంటారు?

జ. అండన్యాస స్థానం

17. ఆవశ్యక అంగాలు→ కేసరావళి, అండకోశం

జ. అనావశ్యక అంగాలు → ఆకర్షక పత్రావళి, రక్షక పత్రావళి

18. స్త్రీ, పురుష ప్రత్యుత్పత్తి అవయవాలు ఉన్న పుష్పాలనేమంటారు?

జ. ద్విలింగ పుష్పం

19. కేసరావళి లేదా అండకోశం మాత్రమే కలిగిన పుష్పాలనేమంటారు?

జ. ఏకలింగ పుష్పం

20. పుష్పాసనంపై పుష్పభాగాల అమరికను బట్టి వాటి రకాలు?

1) సర్పిలాకార పుష్పం → మాగ్నోలియా, ఫైజాండ్ర
2) అర్ధ చక్రీయ పుష్పం → అనోనా
3) చక్రీయ పుష్పం → హైబిస్కస్, క్రాటలేరియా, దతుర
4) సౌష్టవయుత పుష్పం → హైబిస్కస్, ఎల్లియం
5) పాక్షిక సౌష్టవయుతం → డాలికాస్
6) సౌష్టవ రహితం → కెన్నా ఇండికా
7) అండకోశాదస్థిత పుష్పం → అనోనా, దతుర
8) పద్యండకోశ పుష్పం → రోజా, క్రోటలేరియా
9) అండకోశపరిక పుష్పం → ట్రైడాక్స్, మ్యూసా

21. పుష్ప పుచ్ఛాలు–రకాలు?

జ. 1) పత్రాకార పుష్ప పుచ్ఛాలు → పైసమ్, లాథిరస్, అకాలిసా
2) మకుట దళాకార పుష్పపుచ్ఛాలు → బోగస్ విల్లియా, పోయిన్‌సెట్టియా
3) పరిచక్ర పుచ్ఛావళి → ట్రైడాక్స్, ఎలియం
4) మట్ట పుచ్ఛావళి → కోకాస్, మ్యూసా
5) పుటదళోపరి పుచ్ఛాలు → హైబిస్కస్

22. రక్షక పత్రాలు, ఆకర్షక పత్రాలను కలిపి ఏమంటారు?

జ. పరిపత్రం

23. పరిపత్రం – రకాలు?

జ. 1) పరిపత్ర రహితం → యుఫర్బియా, పోయిన్‌సెట్టియా
2) పరిపత్రయుతం
- ఏక పరిపత్రయుతం → క్రోటాన్

24. మొగ్గ దశలో పరిపత్ర భాగాలైన రక్షక, ఆకర్షక పత్రావళి భాగాల అమరికను ఏమంటారు?

జ. పుష్పరచన

25. ఫల దళాల సంఖ్య ఆధారంగా అండాశయాల రకాలు?

జ. 1) ఏక ఫల దళయుతం → డాలికొస్

2) ద్విఫల దళయుతం → బ్రాసికా, ట్రైడాక్స్

3) త్రిఫల దళయుతం → కోకాస్

4) చతుర్ఫల దళయుతం → గాసీపియం

5) పంచఫల దళయుతం → హైబిస్కస్

6) బహుఫలదళయుతం → అనోనా

26. అండాశయంలో అండన్యాసస్థానంపై అండాలు అమరిఉండే విధానాన్ని ఏమంటారు?

జ. అండన్యాసం

27. అండన్యాసం–రకాలు?

జ. 1) ఉపాంత అండన్యాసం – లెగ్యూమినేసి, కెలోట్రాఫిస్

2) కుడ్య అండన్యాసం – బ్రాసికా, కుకుర్బిట, కారికా

3) స్తంభ అండన్యాసం – హైబిస్కస్, ఎల్లియం

4) కేంద్ర అండన్యాసం – డయాంథస్, ప్రిమ్యులా

5) ఉపరితత అండన్యాసం – నింఫియా

6) అగ్రాండన్యాసం – క్విస్ క్వాలిస్, నిలంబయం

28. కేసరాలు తమలో తాము బంధితం కావడాన్ని ఏమంటారు?

జ. సంసంజనం

29. కేసరాలు, ఆకర్షణ పత్రావళిలో సంయుక్తమవ్వడాన్ని ఏమంటారు?

జ. మకుట దళోపరిస్థిత కేసరాలు. ఉదాహరణ: ల్యూకాస్, దతుర

30. సంయుక్త కేసరావళికి ఉదాహరణ?

జ. కుకుర్బిటేసి మొక్కలు

31. ఫలదీకరణానంతరం రక్షక పత్రాలు ఫలంతో పాటు పెరిగితే దాన్ని ఏమంటారు?

జ. ఆక్రిసెంట్. ఉదాహరణ: ఫైసాలిస్

32. ఫలదీకరణాంతరం రక్షక పత్రాలు ఫలంతో పాటు పెరగనటువంటి వాటిని ఏమంటారు?

జ. మాక్రిసెంట్. ఉదాహరణ: టమోట, వంగ, మిరప